# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 58 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | బుధవారం | 28-5 -2025 | వెల : .రూ. 5.00


# భూభారతి పేద రైతులకు చుట్టం

**ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి**



- జూన్ 3 నుంచి 20 వరకు మూడోదశ రెవెన్యూ సదస్సులు
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- ధాన్యం కొనుగోళ్లలో దుష్ప్రచారాలను ఎండగట్టాలి
- మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భూభారతి పేద రైతులకు చుట్టమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో సిఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. -మిగతా 2 లో



## జూన్ 2న కవిత కొత్త పార్టీ

- షర్మిల లాగే పాదయాత్రకు సన్నాహాలు
- కేసీఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ
- బీజేపీ ఏంపీ రఘునంద్ రావు సంచలన వ్యాఖ్యలు

మెదక్,
తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై -మిగతా 2 లో




## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- ఛత్తీస్‌ఘడ్‌లో 18మంది లొంగుబాటు

రాయపూర్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
దేశ వ్యాప్తంగా మావోల ఏరివేతకు కేంద్రం పూనుకుంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లోతిష్ట వేసిన మావోయిస్టుల ఏరివేతకు ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఇక ఇటీ-వల కాలంలో మావోలకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద ఎత్తున మావోయిస్టులు హతమయ్యారు. కర్రెగట్టు-లో పదుల కొద్ది మావోలు చనిపోయారు. ఇటీవల అగ్ర నేత నంబాల కేశవరావు కూడా హతమయ్యాడు. ఇలాంటి తరుణంలో ఛత్తీస్‌గఢ్‌లో కీలక -మిగతా 2 లో

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం



**1947లో దేశాన్ని ముక్కలు చేసిన దగ్గరనుంచీ పాక్‌ది ఉగ్రబాటే**

- పీవోకే స్వాధీనంలో పటేల్ మాటలను లక్ష్యపెట్టని పాలకులు
- అదే ఇప్పటికీ మనలను వేధిస్తోంది
- గుజరాత్ పర్యటనలో ఎల్లెడలా దేశభక్తి కనిపించింది
- ఇది భారత్ ప్రజల హృదయాలను ఆవిష్కరించింది
- రెండోరోజు గుజరాత్ పర్యటనలో మోడీ

గాంధీనగర్,మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
భారత్ నుంచి ఉగ్రవాద ముల్లును ఏరేస్తామని ప్రధాని మోడీ చెప్పారు. గుజరాత్ పర్యటనలో భాగంగా రెండోరోజు మంగళవారం ప్రధాని మోడీ గాంధీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. తర్వాత మహాత్మా మందిర్‌లో రూ. 5,536 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రధాని మాట్లాడుతూ.. మరోసారి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం నుండి ఉగ్రవాద ముల్లును తొలగించాలని -మిగతా 2 లో



## ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

**ఉన్నత పోస్టుల భర్తీలో మోడీ నిర్లక్ష్యం: రాహుల్**

న్యూఢిల్లీ,
ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన వర్గాల వారి పట్ల మోడీ ప్రభుత్వం వివక్ష చూపుతోందని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతుల చెందిన వారి పట్ల మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షను వ్యవస్థాగత వివక్షగా రాహుల్ అభివర్ణించారు. ఈ తరగతులకు చెందిన అర్హత కలిగిన అభ్యర్థులను ఎన్ఎఫ్ఎస్ (నాట్ ఫౌండ్ సూటబుల్) అని తిరస్కరిస్తున్నారు. -మిగతా 2 లో



## కడపలో అట్టహాసంగా టీడీపీ మహానాడు

- జెండా ఆవిష్కరించి ప్రారంభించిన చంద్రబాబు
- తెలుగుదేశం జెండా..జాతికి అండ అన్న అచ్చన్నాయుడు

కడప, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అధికారం చేపట్టిన తొలి ఏడాదిలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కడపలో అట్టహాసంగగా ప్రారంభమైంది. కడప అంతటా పసుపుమయమయ్యింది. మూడురోజుల పాటు జరిగే మహానాడుకు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేశ్‌తో పాటు, మంత్రులు అచ్చెన్నాయుడు, కేశవ్, అనిత తదితర నేతలుమాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. చంద్రబాబు ఫొటో ప్రదర్శన, రక్తదాన శిబిరాల్ని ప్రారంభించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి , పార్టీ జెండాను -మిగతా 2 లో



## 21 మంది హైకోర్టు జడ్జిల బదిలీ

- తెలంగాణకు మరో ముగ్గురు
- రాష్ట్ర హైకోర్టుకు జస్టిస్ దేవానంద్
- కొలిజియం సిఫార్సు

న్యూఢిల్లీ మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
వివిధ హైకోర్టుల్లో పనిచేస్తున్న 21 మంది న్యాయమూర్తుల బదిలీకి సుప్రీంకోర్టు కొలిజియం మంగళవారం సిఫార్సు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి నేతృత్వంలోని కొలీజియం మంగళవారం సమావేశమై, బదిలీలకు లేదా యథాస్థానాలకు పంపడానికి సిఫార్సు చేసింది. ఈ వివరాలను సుప్రీంకోర్టు అధికారిక -మిగతా 2 లో



## సింగరేణి జాగృతి ఆవిర్భావం

**కోఆర్డినేటర్లను నియమించిన కవిత**

హైదరాబాద్,మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో సింగరేణి జాగృతి ఆవిర్భావించింది. మంగళవారం తన నివాసంలో సింగరేణి కార్మికులతో కవిత సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. టీ-బీజీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పని -మిగతా 2 లో

## తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి



- నైరుతికి తోడు బంగాళాఖాతంలో ఆవర్తనం
- పలు జిల్లాల్లో జోరు వానలు
- వేములవాడ జలమయం
- హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

హైదరాబాద్,మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నైరుతి రుతుపవనాలు దక్షిణ తెలంగాణలోకి విస్తరించాయి. ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ కారణంగా రేపు, ఎల్లుండి తెలంగాణలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గంటకు 40-50 కి.మీ -మిగతా 2 లో

## కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

**వచ్చే నెల 5న హాజరయ్యే ఛాన్స్**



హైదరాబాద్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కాళేశ్వరం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జూన్ 5వ తేదీన పీసీ ఘోష్ కమిషన్ ముందు కేసీఆర్ విచారణకు హాజరు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది. గులాబీ బాస్ కి కాళేశ్వరం మిషన్ నోటీసులు ఇచ్చినప్పటికీ నుంచి పార్టీలో -మిగతా 2 లో

# భూభారతి పేద రైతులకు చుట్టం

(మొదటి తరువాయి)

ఈ సమీక్షకు మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు హాజరయ్యారు. ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతిపై ఈ సమీక్షలో చర్చించారు. ఇందిరమ్మ ఇళ్లకు మేస్త్రీ ఛార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలని సిఎం అన్నారు. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ వేయాలని పేర్కొన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలని తెలిపారు. ఇటుక తయారీ, సెంట్రింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రాక్టికల్ సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కొత్త టెక్నాలజీని వాడాలని సూచించారు. 29, 30 తేదీల్లో ఇన్‌ఛార్జ్ మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ఆదేశించారు. ఈసారి 15 రోజుల ముందే రుతుపవనాలు వచ్చాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందిస్తున్నానన్నారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు- చెల్లించాం.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. చేసిన మంచి పనిని చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు ప్రచారంలోకి వస్తున్నాయి.. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేశారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్ గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండి.. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టండి.. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి.. జిల్లాలవారిగా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని
నియనించుకోండి.. భూభారతి పేద రైతులకు చుట్టం.. భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించాలి.. భూభారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయండి.. జూన్ 3 నుంచి 20 వరకు మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు చాలా కీలకం.. క్షేత్రస్థాయిలో బాగా జరగాలంటే అది కలెక్టర్ల చేతిలోనే ఉంది.. మండలస్థాయిలో ధరల నియంత్రణ కమిటీ- వేయాలి.. మేస్త్రీ చార్జీలు, క్రషర్ ధరలను పర్యవేక్షించాలి.. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో సరఫరా చేయాలి.. ఇటు-క తయారీ, సెంట్రింగ్ యూనిట్స్ ఏర్పాటు-కు రుణాలు అందించండి..29, 30 తేదీల్లో జిల్లాల.. ఇంచార్జ్ మంత్రులు సంబంధిత జిల్లాల్లో పర్యటించాలి.. జూన్ 1 నాటికి పూర్తి నివేదిక అందించాలి.. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని అన్నారు.

# ఉగ్రవాద ముల్లునే ఏరిపడేస్తాం

(మొదటి తరువాయి)

తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. నేను గత రెండు రోజులుగా గుజరాత్‌లో ఉన్నాను. నిన్న వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్.. ఈరోజు గాంధీనగర్‌ను సందర్శించాను. నేను ఎక్కడికి వెళ్ళినా.. అది కాషాయ సముద్రం గర్జించే శబ్దంలాగా, దేశభక్తి తరంగంలా అనిపించింది. కాషాయ సముద్రం గర్జన, రెపరెపలాడే త్రివర్ణ పతాకం, ప్రతి హృదయంలో మాతృభూమి పట్ల అపారమైన ప్రేమను చూపించింది. ఇది చూడటానికి మరపురాని దృశ్యం అని ఆయన అన్నారు. 1947 లో దేశం మూడు భాగాలుగా విభజించబడింది. ఆ రాత్రినే, కాశ్మీర్‌లో మొదటి ఉగ్రవాద దాడి జరిగింది. మన దేశంలో కొంత భాగాన్ని ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదులను ఉపయోగించి పాకిస్తాన్ స్వాధీనం చేసుకుంది. ఆ రోజున, మనకు పిఓకె వచ్చే వరకు మన సాయుధ దళాలు ఆగకూడదని సర్దార్ పటేల్ చెప్పినా.. ఎవరూ ఆయన మాట వినలేదు. ఇప్పుడు మనం గత 75 సంవత్సరాలుగా ఈ ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్నాం. పహల్గామ్ కూడా దానికి ఒక ఉదాహరణ. పాకిస్తాన్‌తో యుద్ధాలు జరిగినప్పుడు, మేము పాకిస్తాన్‌ను మూడుసార్లు ఓడించాం అని మోడీ చెప్పారు. ఒక శరీరం ఎంత బలంగా ఉన్నా, ఒక ముల్లు గుచ్చుకుంటే అంతా నొప్పిగా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ మద్దతుతో దేశంలోకి ప్రవేశిస్తున్న ఉగ్రవాదమే ఆ ముల్లు అని, దాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. దేశ భద్రత, అభివృద్ధి, సంస్కృతి, జాతీయ గౌరవం గురించి మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లోని ప్రతి మూలలో దేశభక్తిని చూశానని, ఇది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఉందని మోదీ పేర్కొన్నారు. గుజరాత్ పర్యటనలో రెండో రోజు వడోదర, దాహోద్, భుజ్, అహ్మదాబాద్ వంటి ప్రాంతాలను సందర్శించిన తర్వాత మోదీ గాంధీనగర్‌లో పలు కార్యక్రమాలను ప్రారంభించారు. 1947 విభజన తర్వాత మొదలైన ఉగ్రవాద దాడులను గుర్తు చేసిన ఆయన, ఆ రోజు ముజాహిదీన్‌ను అంతమొందించి, సర్దార్ పటేల్ సలహాను పాటించి ఉండి ఉంటే, ఈ 75 ఏళ్ల ఉగ్రవాద చక్రం మనకు కనిపించేది కాదన్నారు. పాకిస్థాన్ ఇప్పటికీ ఉగ్రవాదాన్ని ఒక పరోక్ష యుద్ధంగా వినియోగించుకుంటోందని, కానీ అది నిజానికి ఒక వ్యూహాత్మకమైన యుద్ధమేనన్నారు ప్రధాని మోదీ. ఇటీవలి కాలంలో జరిగిన భారత ఉగ్రవాద వ్యతిరేక చర్యల గురించి కూడా ప్రధాని వివరించారు. 22 నిమిషాల్లో భారత్ 9 పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది కెమెరాల ముందే జరిగింది. ఇక రుజువుల కోసం ఎవరిని అడగాల్సిన అవసరం లేదు. శవపేటికలపై పాక్ జెండాలు పెట్టి, వారికి సెల్యూట్ చేయడం ద్వారా, వారు ఉగ్రవాదాన్ని తమ అధికారిక విధానంగా చెప్పుకున్నారు. ఈ వ్యాఖ్యల ద్వారా ప్రధాని మోదీ, దేశ భద్రతపై మౌనంగా ఉండకుండా, ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. 2014 మే 26న నేను ప్రధాని పదవిని స్వీకరించాను. అప్పటి భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 11వ స్థానం. కానీ ప్రస్తుతం అది నాలుగో స్థానానికి చేరిందని మోదీ గుర్తు చేశారు.

# కడపలో అట్టహాసంగా టీడీపీ మహానాడు

(మొదటి తరువాయి)

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం జెండా.. తెలుగు జాతికి అండ అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మహానాడు వేదికపై మంత్రి మాట్లాడుతూ.. తెలుగు ప్రజల కోసం, తెలుగు రాష్ట్రల ప్రగతి కోసం టీడీపీ కృషి చేస్తుందన్నారు. పౌరుషాల గడ్డ కడపలో పసుపు జెండా సత్తా చూపించేందుకు తెలుగు దండు కదం తొక్కిందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక మహానాడు ఈసారి కడపలో ఘనంగా జరుగుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నేత నారా లోకేష్ అని వెల్లడించారు. పార్టీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎప్పుడూ అండగా ఉంటారన్నారు. వైసీపీ భూస్థాపితం అయిపోయిన పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీకి రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలతో జగన్ అండ్ కో టీ-మ్ ప్రజా సంపద దోచుకుందని ఆరోపించారు. వస్తున్నా మీ కోసం అని నాడు చంద్రబాబు భరోసా ఇచ్చారని.. యువగళం పేరుతో తెలుగు ప్రజలకు నారా లోకేష్ అండగా నిలిచారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.
అలుపెరగని శ్రామికుడు సీఎం చంద్రబాబు అని ఏపీ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు వచ్చినా నిలబడి పోరాడారని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటే ఉన్నతస్థాయికి వెళ్లొచ్చని చెప్పారు. కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. యువగళం ద్వారా పార్టీకి లోకేష్ కొత్త శక్తి ఇచ్చారన్నారు. చంద్రబాబు, లోకేష్‌ను చూసి క్రమశిక్షణ నేర్చుకోవాలని పల్లా శ్రీనివాస్ వెల్లడించారు. వైసీపీ పాలనలో పార్టీ అధ్యక్షుడి నుంచి కార్యకర్త వరకు అనేక ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. వైసీపీ మాదిరిగా గాలికి పుట్టిన పార్టీ కాదని, తమది బడుగు, బలహీనవర్గాల నుంచి పుట్టిన పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్నా ఎవరికీ సాధ్యం కాదని పేర్కొన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న టీడీపీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పాటుతో కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారని తెలిపారు. ఉన్నా.. లేకున్నా.. ప్రజల కోసమే టీడీపీ రాజకీయం చేస్తున్నదన్నారు.

# 21 మంది హైకోర్టు జడ్జిల బదిలీ

(మొదటి తరువాయి)

వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. మద్రాస్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ బట్టు దేవానంద్‌ను రాష్ట్ర హైకోర్టుకు, తెలంగాణ హైకోర్టు జడ్జి సుజోరు పాల్‌ను కొల్‌కతా హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. కర్ణాటకలో పనిచేస్తున్న జస్టిస్ సి.సుమలత, జస్టిస్ లలిత కన్నెగంటి, పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిలను తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేయాలని కొలిజియం సిఫార్సు చేసింది. కర్ణాటక హైకోర్టు జడ్జిగా ఉన్న జస్టిస్ వి.కామేశ్వరరావు, బాంబే హైకోర్టు జడ్జి నితిన్ వాసుదేవ్ సాంబ్రేలను ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. గౌహతి హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ సుమన్ శ్యామ్, ఎల్‌ఎస్ జమీర్, ఎం రంజన్ పాఠక్‌లను వరుసగా బాంబే, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా హైకోర్టులకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. అలహాబాద్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ అశ్వనీ కుమార్ మిశ్రాను పంజాబ్-హర్యానా హైకోర్టుకు, పంజాబ్-హర్యానా హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ సంజీవ్ ప్రకాష్ శర్మను రాజస్థాన్ హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ వివేక్ చౌదరి (అలహాబాద్ హైకోర్టు)ను ఢిల్లీ హైకోర్టుకు, జస్టిస్ దినేష్ కుమార్ సింగ్ (కేరళ)ను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేయాలని కోరింది. జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ (మద్రాస్ హైకోర్టు)ను మధ్యప్రదేశ్‌కు, జస్టిస్ ఓం ప్రకాష్ శుక్లా (అలహాబాద్)ను ఢిల్లీకి బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ చంద్రశేఖర్ (రాజస్థాన్ హైకోర్టు)ను బాంబేకు, జస్టిస్ సుధీర్ సింగ్ (పంజాబ్-హర్యానా)ను పాట్నాకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. పంజాబ్-హర్యానా హైకోర్టులో పని చేస్తున్న జస్టిస్ అనిల్ క్షేత్రపాల్‌ను, జస్టిస్ అరుణ్ కుమార్ మోంగా (రాజస్థాన్)ను ఢిల్లీ హైకోర్టుకు, అలహాబాద్ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ జయంత్ బెనర్జీని కర్ణాటకకు బదిలీ చేయాలని కొలిజియం సిఫార్సు చేసింది.

# తెలంగాణలో విస్తరిస్తున్న నైరుతి

(మొదటి తరువాయి)

వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తెలంగాణలోని 4 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో బుధ, గురువారాల్లో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీంతో రాబోవు రెండు, మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున పాత భవనాలు, చెట్ల కింద ఉండకూడదని హెచ్చరిస్తున్నారు. పొలాలకు వెళ్లే రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇక, హైదరాబాద్ నగరంలో సాయంత్రం 7.30 గంటలకి వాన ప్రారంభమైంది. ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ నగరంలో జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మెహిదీపట్నం, టోలిచౌకి, ఫిలింనగర్, మణికొండ, గచ్చిబౌలి, మియాపూర్, లింగంపల్లి, పటాన్ చెరు, ఆర్సీపురం, బీరంగూడ, సికింద్రాబాద్, మలక్ పేట్, దిల్ సుఖ్ నగర్, ఆరాంఘర్, పంజాగుట్ట, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, షాపూర్, సూరారం, దుండిగల్, కొండాపూర్, పాటీనతో పాటు- పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది.

# జూన్ 2న కవిత కొత్త పార్టీ

(మొదటి తరువాయి)

జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో
మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు- కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు- కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్‌ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు- హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్‌ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

(మొదటి తరువాయి)

పరిణామం చోటుచేసుకుంది. సుక్మా జిల్లాలో పోలీసుల ఎదుట 18 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 10 మందిపై గతంలో రూ.38 లక్షల రివార్డు ఉంది. సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ముందు మావోయిస్టులు లొంగిపోయారు. గత సోమవారం నారాయణపూర్‌లో 26 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు తలలపై కలిపి రూ.4.5 లక్షల రివార్డు ఉంది. వీరిలో ఐదుగురు మహిళా మావోయిస్టులు ఉన్నారు. వీరి తలపై ఒక్కొక్కరికి రూ. లక్ష రివార్డు ఉంది. ఒకప్పుడు వివిధ ప్రాంతీయ కమిటీ-ల్లో చురుకుగా పనిచేసిన ఈ మహిళలు.. సంవత్సరాల తరబడి కష్టాలు మరియు మావోయిస్టు భావజాలంపై పెరుగుతున్న భ్రమలు కారణంగా హింసాత్మక జీవితాన్ని విడిచిపెట్టాలనే కోరికను వ్యక్తం చేశారు. అధికారులు వారి నిర్ణయాన్ని స్వాగతించారు.ద

# ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాల పట్ల వివక్ష

(మొదటి తరువాయి)

ఇది మనువాదం యొక్క కొత్త రూపం అని రాహుల్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, ఓబిసి తరగతులకు చెందిన అభ్యర్థులను నాయకత్వ పాత్రల నుండి మినహాయించడానికి కేంద్రం ఉద్దేశపూర్వకంగానే వారిని అనర్హులుగా మార్చేస్తుంది. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో 60 శాతం రిజర్వ్‌డు ప్రొఫెసర్ పోస్టులు, 30 శాతం అసోసియేట్ ప్రొఫెసర్ పదవులు ఖాళీగా ఉన్నాయి. సమానత్వానికి విద్య ఒక సాధనం అనే బిఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎస్సీ, ఎస్టీ, ఓబిసిలకు చెందిన వారిని ఉద్దేశపూర్వకంగానే 'నాట్ ఫౌండ్ సూటబుల్' అని తిరస్కరిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కేంద్రం ఈవిధమైన చర్యలతో రాజ్యాంగంపై దాడి చేస్తోంది. సామాజిక న్యాయ ద్రోహానికి పాల్పడుతోంది. ఐఐటిలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇలా అన్నిచోట్ల వీరిపై కుట్ర జరుగుతోంది. వీరు చేసే పోరాటం విద్య కోసమో, ఉపాధి కోసమో చేసే పోరాటం కాదు. ఇది హక్కులు, గౌరవం, భాగస్వామ్యం కోసం చేసే పోరాటమని' అని ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. తాను ఢిల్లీ యూనివర్సిటీ- స్టూడెంట్ యూనియన్ (డియుఎస్‌యు) విద్యార్థులతో మాట్లాడానని.. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు వ్యతిరేక చర్యపై పోరాటం చేస్తామని ఆయన అన్నారు.

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

(మొదటి తరువాయి)

చేస్తామన్నారు. బహుజనులు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తాం అని కవిత స్పష్టం చేశారు. సింగరేణి 11 ఏరియాలకు కో ఆర్డినేటర్లను నియమించినట్లు- పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందన్నారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ జాగృతి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతాం. కేసీఆర్ నాయకత్వంలో డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి సింగరేణిని రక్షించుకున్నామని.. అలాంటి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం తమ అవినీతితో అంతం చేయాలని చూస్తోందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్రమోదీ కోసం పని చేస్తున్నాడని అందుకే కార్మికుల ప్రయోజనాలు దెబ్బతీసే లేబర్ కోడ్ గురించి ఒక్కమాట మాట్లాడటం లేదు. అలియాస్ నేమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి అని కవిత డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరు?

(మొదటి తరువాయి)

కమిషన్ ముందు హాజరు కావాలా లేదా అని అంశంపై తర్జనభర్జన జరిగింది.. కానీ, చివరకు వచ్చే నెల 5న విచారణకు వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు కేసీఆర్. మరోవైపు, జూన్ 6న ఈ-టె-ల రాజేందర్, చివరగా జూన్ 9వ తేదీన హరీష్ రావు హాజరవ్వాలని నోటీసుల్లో పీసీ ఘోష్ కమిషన్ పేర్కొన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణకు కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. అయితే, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీ-సులు అందజేసింది.

## 2025 మే 28, బుధవారం -తెలుగు పంచాంగం




మాసం - పక్షం

మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)

పక్షం: శుక్లపక్షం

తిథి

ద్వితీయ: మే 28, ఉదయం 5:02 నుండి మే 29, తెల్లవారుజామున 1:54 వరకు

నక్షత్రం

మృగశిర: మే 28, తెల్లవారుజామున 2:50 నుండి మే 29, అర్ధరాత్రి 12:29 వరకు

సూర్యోదయం - సూర్యాస్తమయం

సూర్యోదయం: ఉదయం 5:45

సూర్యాస్తమయం: సాయంత్రం 6:41

చంద్రోదయం - చంద్రాస్తమయం

చంద్రోదయం: ఉదయం 6:25

చంద్రాస్తమయం: రాత్రి 8:48

శుభ సమయాలు

బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:08 నుండి 4:56 వరకు

అమృతకాలం: సాయంత్రం 4:31 నుండి 5:58 వరకు

అశుభ సమయాలు

రాహుకాలం: మధ్యాహ్నం 12:24 నుండి 2:03 వరకు

యమగండం: ఉదయం 7:25 నుండి 9:04 వరకు

గులిక కాలం: ఉదయం 10:44 నుండి మధ్యాహ్నం 12:24 వరకు

దుర్ముహూర్తం: మధ్యాహ్నం 11:57 నుండి 12:50 వరకు

వర్జ్యం: ఉదయం 7:53 నుండి 9:20 వరకు

# అమావాస్య రోజు అన్నదానం సంతృప్తినిస్తుంది

### -పలబట్ల ఆనంద్ బాబు





**మేడ్చల్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని పలబట్ల ఆనంద్ బాబు అన్నారు. వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో ECIL X రోడ్ లో అమావాస్య అన్న ప్రసాద వితరణ ముఖ్య అతిధి గా విశిష్ట జువెలర్స్ & డైమండ్స్ జూబ్లీహిల్స్, కొత్తపేట చైర్మన్ పలబట్ల ఆనంద్ బాబు పాల్గొన్నారు. అనంతరం కుషాయిగూడ కు చెందిన పేద వృద్ధురాలు మాలే వరమ్మ కొండూరి విజయ, తోడుపునూరి ఉమారాణి మరియు పడకంటి కమలమ్మ గార్లకు ఈనెల పించిని నాలుగురికి 1000 రూపాయలు చొప్పున నాల్గురికి అందజేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ...పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం, ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. అన్ని దానాలకెల్ల అన్నదానం గొప్పదని,ప్రతి ఒక్కరూ ఇదేస్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలను చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త కోశాధికారి రాముని తిరుమలేష్ గుప్తా కార్యనిర్వాన కార్యదర్శి గంప కృష్ణ గుప్తా ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్





**చౌటుప్పల్,మే 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. చౌటుప్పల్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన టీపీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ముందుగా వాసవికన్యకాపరమేశ్వరి అమ్మవారి చిత్రపటాన్ని పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాని ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ .... అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంచి కంటి భాస్కర్ గుప్తా, సోమవారం సత్య గుప్తా కమిషెట్టి చంద్రశేఖర్, నాంపల్లి శ్రీనివాస్ ,పాలడు వెంకటేష్ ,దాచేపల్లి శ్రీనివాస్ ,తడకమళ్ళ శ్రీనివాస్ విజయ్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య అన్నప్రసాదము పంపిణీ

**మహబూబ్ నగర్,మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
శనేశ్వర జయంతి మరియు అమావాస్యను పురస్కరించుకొని నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్, పాలమూరు జిల్లా రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతములో వున్న ప్రజలకు అన్నప్రసాదమును అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... ఈ బిజీ జీవితంలో ప్రతిఒక్కరికి సంపాదనబిసమయం అనేది ఎంతో విలువైనది అని,అయితే కొందరు సంపాదనలో పడి కొన్ని విషయాలకు సమయం అనేది ఇవ్వడం లేదు. నేను ప్రతిఒక్కరికి ఒక్క చిన్న విషయాన్నీ చెప్పదల్చుకున్నాను.నచ్చితే పాటించండి లేదా వదిలేయండి. మన నిత్య జీవితంలో మన సంపాదనలో నుంచి కాసింత బీదవారికి



వస్తురూపములో ఇచ్చి సహాయం చేయండి. మేమైతే మాకు వున్న దానిలోనుంచి కొంత మందికి అహరముతో ఆకలి తీరుస్తున్నాము. అదేవిదంగా వేసవికాలములో మజ్జిగ అందించడం, కరోనా సమయములో 13 రకాల నిత్యావసర వస్తువులను అందించడం మరియు ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ పరిసర ప్రాంతములో వున్న వారికి ప్రతి నిత్యం ఆహారం మంచినీరు అందించడం జరిగింది. అదేవిదంగా అంగన్వాడీ విద్యార్థులకు అక్షరమాల పతాలను అందిస్తూ, పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులు అందిస్తూ, పేదవారికి బట్టలను కూడా అందించడం జరిగింది.అదేవిదంగా రక్తదానం కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ చెప్పడం జరిగింది.

# అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ హాస్టల్ లపై చర్యలు తీసుకోవాలి

### -సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్





**హైదరాబాద్,మే 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ప్రయివేట్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. హైదరాబాద్ లో సుమారుగా 1500 నుంచి 1600 వరకు ప్రయివేట్ హాస్టల్స్ ఉన్నాయని, ఇందులో కొన్ని హాస్టల్స్ కు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందారనేది స్పష్టత లేదన్నారు. ఈ హాస్టల్స్ పై జిల్లా అదనపు కలెక్టర్ కు మరియు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కానీ అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. హాస్టల్ విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ ఉందా అని ప్రశ్నించారు. హాస్టల్లోని విద్యార్థుల భద్రత కోసం సీసీ కెమెరాల నిఘా, రాత్రి వేలల్లో విషసర్పాలు రాకుండా నిర్వాహకులు తీసుకుంటున్న చర్యలు ఏమిటనేది స్పష్టత లేదన్నారు. జిహెచ్ఎంసి మరియు మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతి లేకుండా, రెసిడెన్సియల్ భవనాల్లో వ్యాపారం చేస్తూ టాక్సీలు చెల్లించకుండా, ప్రజా అవసరాల కోసం వినియోగంచే డొమెస్టిక్ సిలిండర్లను హాస్టల్స్ లో వినియోగిస్తూ, రెసిడెన్షియల్ విద్యుత్ బిల్లులు చెల్లిస్తూ కమర్షియల్ వ్యాపారం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు హాస్టల్ నిర్వహిస్తున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, ప్రజా రవాణాను వ్యవస్థను ఆధునికరించడానికే పిఎం ఈ -డ్రైవ్ పథకం...

### -2000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించిన ప్రధాని మోడీకి, కేంద్రమంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు..

### -బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్..



**కరీంనగర్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి, నగర ప్రజా రవాణా వ్యవస్థను ఆధునికరించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని , అందులో భాగంగానే పీఎం ఈ - డ్రైవ్ పథకంతో దేశవ్యాప్తంగా 2026 సంవత్సరం వరకు ప్రధాన నగరాలు ,పట్టణాల్లో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలనే లక్ష్యంతో పనిచేస్తుందని, ఆ దిశలో ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి 2000 బస్సులు కేటాయించడం హర్షనీయమని, దీనికి ప్రధాని మోదీ, కేంద్రమంత్రి కుమారస్వామికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ పర్యావరణ రహిత ప్రజా రవాణాలో ఎలక్ట్రానిక్ బస్సుల విస్తరణ ప్రధానమైనదన్నారు. ప్రధానంగా భారతదేశంలోని ప్రధాన నగరాలలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగంతో కార్బన్ ఉద్గారాలను తగ్గించి, పర్యావరణాన్ని రక్షిస్తూ పరిశుభ్రమైన ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం పర్యావరణ అనుకూల రవాణా కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా దేశవ్యాప్తంగా 100 శాతం ఎలక్ట్రిక్ ఫికేషన్ అనే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుందన్నారు. ఇది భవిష్యత్తులో రవాణా వ్యవస్థకు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ముఖ్యంగా దీనివల్ల డీజిల్ దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుందని, ఇంధన ఖర్చు తగ్గి , ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అలాగే పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఉద్భవించిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.


# శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి టెంపుల్, కాలనీ ప్రజల అవసరాల కోసం బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్..

### -బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన దేవాలయ కమిటీ బాధ్యులు, కాలనీ ప్రజలు.



**తిమ్మాపూర్, మే 27( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయము, స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ బోర్ వెల్ వేయించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు, శ్రీ వెంకటేశ్వర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి గుడి , స్థానిక కాలనీ ప్రజల నీటి అవసరాల కోసం దేవాలయ, కాలనీ చౌరస్తాలో బోర్ వేయించాలని వినతిపత్రం సమర్పించారు. ఆ సమయంలో తప్పకుండా బోరు వేయిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బోర్ వెల్ వేసినందుకు దేవాలయ, కాలనీ అధ్యక్షులు చిందం నరసయ్య , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర లు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు దేవాలయ కమిటీ , కాలనీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

# అచ్చుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పసుపుల శివకుమార్



**వనపర్తి,మే 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఏప్పటినుండో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు అన్నిట్లో ముందు అడుగున నిలిచిన నాయకుడు పసుపుల శివకుమార్ ని అచ్చుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి గ్రామ అధ్యక్షునిగా పసుపుల శివకుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీకి సేవలందించాను అదేవిధంగా ఇప్పుడు అధ్యక్షునిగా కూడా మంచి సేవలు అందిస్తానని అందరికీ అందుబాటులో ఉంటానని అందరితో కుటుంబ సభ్యునిగా కలిసిమెలిసి ఉంటానని దానికి తగ్గట్టుగా గ్రామానికి తగ్గ సేవ చేస్తానని ఎవరికి ఏ ఆపద ఉన్న ముందలు ఉంటానని అన్ని పథకాలు అందరికీ అందేటట్లు తన వంతు కృషిగా పనిచేస్తానని ఆయన ఈ విధంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ,యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య రోజున చేసే దానం వలన శుభ ఫలితాలు

– నీల మధుసూదన్ గుప్తా



ఎల్బీనగర్,మే 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
అమావాస్య పురష్కరించుకొని ఆర్యవైశ్య మహాసభ హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నిల మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా హస్తినాపురం ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బిజ్జల వేణు గుప్త మాట్లాడుతూ... అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో పవిత్రమైంది,అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానల అన్నదానం మిన్న అన్ని అన్నారు. ఈకార్ర్యమంలో సుమారు 500 మంది కి ప్రసాద వితరణ చేసినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం ఆర్యవైశ్య సంఘ కోశాధికారి బండారు సుధాకర్ గుప్త, పిఆర్వో వెంకటేష్ గుప్త, యువజన విభాగం అధ్యక్షులు గణేష్ గుప్త ,జిల్లా మహిళా విభాగం అదనపు సెక్రెటరీ ఆలంపల్లి పల్లవి, జిల్లా నాయకులు ఆలంపల్లి నారాయణ గుప్తా , మిర్యాల రాజు గుప్త , రవీందర్ గుప్త , మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# శనీశ్వరుడికి తైలాభిషేకం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



శంషాబాద్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో ఈరోజు శని జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ శనికి తైలాభిషేకం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయి. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల మనిషికి కీర్తి, ఐశ్వర్యం లభిస్తాయి అని తెలిపారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ శంకర్ రాజు ముఖియా ,అర్చకులు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ను సన్మానించారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, కృష్ణా రెడ్డి,జాంగ నర్సింహులు, కుమారస్వామి గౌడ్,బుచ్చయ్య,కొప్పునూరి ప్రవీణ్,తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్,కృష్ణ, సీతారాం, లింగా రెడ్డి గూడ అశోక్, సతీష్,కిట్టు, గంగమోని సత్తయ్య,మాణిక్యం,అనిల్ గౌడ్, ప్రభు,శ్రీశైలం,వెంకట్ చారి, శ్రీకాంత్ గౌడ్,మనీష్ శర్మ,తదితరులు పాల్గొన్నారు..

# జూన్ 2న కవిత కొత్త పార్టీ?

– రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



తూప్రాన్, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటాయిపల్లి గ్రామంలో బ్రాంచ్ పోస్టాఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా మెదక్ పార్లమెంటు సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం వేలాది మంది పోరాడి త్యాగం చేసినా, చివరికి ఒకే కుటుంబం అధికారంలో నిలిచిపోయిందని, ఇప్పుడు అదే కుటుంబం లోపలి తగాదాలతో తెలంగాణ ప్రజలకు సంబంధం లేకుండా రాజకీయ డ్రామా చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడున్న పరిస్థితులను పక్క రాష్ట్రంలో షర్మిల రాజకీయ ప్రస్థానంతో పోలుస్తూ, జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటించనున్నారని సమాచారం గట్టిగా వినిపిస్తుందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మహిళా హక్కులు గుర్తుకు రాకపోవడం, పదేళ్లు పాలనలో కొనసాగినా బీసీ హక్కులను గుర్తించలేకపోవడం, ఫూలే విగ్రహాన్ని స్థాపించలేకపోవడం, అంతే కాకుండా బీసీ నేత ఈటెల రాజేందర్‌ను అర్థరాత్రి పార్టీ నుంచి బహిష్కరించినప్పుడు ఆ హక్కులు గుర్తుకు రాకపోవడం వంటి అంశాలపై ఆయన తీవ్ర ప్రశ్నలు సంధించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ రాజకీయ రంగంలో కొత్త మలుపు తిరిగే సూచనలు కనిపిస్తున్న నేపథ్యంలో, ఈ వ్యాఖ్యలు మరింత ఆసక్తిని రేకెత్తించాయి. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో వేచిచూడాల్సిందే.

# ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి



అచ్చంపేట,మే 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఐ ఎన్ టీ యూ సి జాతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి,అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ ఆదేశాలునుసారం అచ్చంపేట టౌన్ పాత బస్టాండ్ వద్ద ఉన్న జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీపీ రామనాథం, పాల శీతలీకరణ చైర్మన్ దొడ్ల నర్సయ్య యాదవ్, వార్డు కౌన్సిలర్ గౌరీ శంకర్, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్, ఐ ఎన్ టీ యూ సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ ,అచ్చంపేట టౌన్ అధ్యక్షులు ఎండీ గౌస్ పాష, సేవాదళ్ తాలూకా అధ్యక్షులు జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస చారి, లాలు యాదవ్, సీతారాం నాయక్, ఈశ్వర్ నాయక్, ఇస్లావత్ రాము నాయక్, రామావత్ వినోద్, శేఖర్, శంకర్, పాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.
నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.
అన్నివేళలా మీతో పాటు ఉంటుంది
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909
మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.
మీ గొంతుకకు మేమే వేదిక – నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# తెలుగు శాస్త్రవేత్తకు జాతీయ పురస్కారం

–ఆమనగల్లు వాసి సామల సాయి కుమార్‌కు 2024-25 జియాలజీ పురస్కారం



హైదరాబాద్, మే 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):
భారత భూగోళ పరిశోధన సంస్థ లో భూగోళ శాస్త్రవేత్తగా సేవలందిస్తున్న తెలుగు శాస్త్రవేత్త శ్రీ సామల సాయి కుమార్‌కు 2024-25 సంవత్సరానికి గానూ జాతీయ భూగోళ శాస్త్ర పురస్కారం లభించనుంది. దేశవ్యాప్తంగా భూగోళ పరిశోధనలందించిన వారికి ప్రదానం చేసే ఈ ప్రతిష్ఠాత్మక బహుమతి, శాస్త్రరంగంలో అత్యున్నత గౌరవాల్లో ఒకటిగా పేరుగాంచింది. ఒడిశా రాష్ట్రంలో ఆయన చేసిన ఖనిజ అన్వేషణలు ఈ గౌరవానికి నాంది అయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తామ్రం, బంగారం, యురేనియం, కోబాల్ట్ వంటి వ్యూహాత్మకంగా కీలకమైన ఖనిజాల గుర్తింపులో ఆయన చూపిన ప్రతిభ ప్రాధాన్యత సాధించింది. రక్షణ, హరితశక్తి, పరిశ్రమల అభివృద్ధికి అత్యంత అవసరమైన ఈ ఖనిజాల లభ్యత ద్వారా దేశ ఆర్థిక రంగానికే శక్తి ఆధారిత విధానాలకు కూడా బలమైన మద్దతు లభించనుంది. సామల సాయి కుమార్ ఓస్మానియా యూనివర్శిటీ నుండి జియాలజీలో పీజీ పూర్తి చేశారు. ఆధునిక భూభౌగోళిక సాంకేతికతలో ఆయనకు ఉన్న అనుభవం, పరిశోధన పట్ల చూపిన ఆసక్తి ఆయన్ను ఈ స్థాయికి చేర్చినవిగా పరిశోధనావర్గాలు చెబుతున్నాయి. రాజధాని ఢిల్లీలో జరుగనున్న ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి చేతులమీదుగా ఈ పురస్కారం అందించనున్నారని కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ వర్గాలు తెలిపాయి. తెలుగు శాస్త్రవేత్తకు దేశస్థాయిలో లభిస్తున్న ఈ గౌరవం తెలుగు ప్రజలకు గర్వకారణంగా మారింది.


# ప్రతిపక్షాలవి బురద చల్లే యత్నాలు


–మార్కెట్ చైర్మన్ గీతా నర్సింహ




ఆమనగల్లు, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్లో రైతులతో ఏర్పాటైన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నర్సింహ ప్రతిపక్షాల తీరును తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేసిన సేవలను చూసి ఓర్వలేక బీజేపీ, బీ.ఆర్.ఎస్ పార్టీల నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ, బీ.ఆర్.ఎస్ కలయికలో మరోసారి వారి చీకటి స్నేహం బయటపడిందని వ్యాఖ్యానించారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధర, సన్నలకు ?500 బోనస్, రెండేళ్ల వ్యవధిలో ?2 లక్షల రుణమాఫీ లాంటి సౌకర్యాలను ప్రతిపక్షాలు ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రకృతి వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వంపై దండుకొట్టడం తగదని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం రైతుల కోసం ఎప్పటికప్పుడు పోరాడుతూ, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకి మంచినీళ్లు, మధ్యాహ్న భోజనం, తడి పత్రాలు, గోనిబస్తాల సరఫరా వంటి సౌకర్యాలు అందజేస్తున్నారని వివరించారు. "నిన్న బీజేపీ, బీ.ఆర్.ఎస్ నేతలు పనికట్టుకుని ధర్నాలు చేయడం సిగ్గుచేటు. కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం చేస్తున్న ప్రతి మంచి పనిని చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తూ మోసగించేందుకు యత్నిస్తున్నారు. కానీ రైతులు ఎవరి ప్రయోజనాన్ని ఎలా గుర్తించాలో బాగా తెలుసు. ఈసారి ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెబుతారు," అని గీతా నర్సింహ కఠినంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా, వస్పుల శ్రీశైలం, తాళ్ల రవీందర్, కండె పాండురంగయ్య, వెంకట్ రెడ్డి, జంగయ్య గౌడ్, అజీమ్, జల్ల రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, విటాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, వెంకటేష్, జంతుక అనిల్, గౌస్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లపై నుంచి విద్యుత్ తీగల తొలగింపు





–దశాబ్దాల భయం.. ఒక్క నిర్ణయంతో పరిష్కారం

చింతపల్లి, మే 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రజలు సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ ప్రమాద భయం ఎట్టకేలకు తొలగింది. గత 50 ఏళ్లుగా ఊరి మధ్యలో ఇండ్ల పైభాగానుగా సాగుతున్న 11 కె.వి. విద్యుత్ తీగలు ఇబ్బందులకు మూలంగా మారిన సంగతి తెలిసిందే. వర్షం, ఈదురు గాలులు వచ్చిన ప్రతీసారి తీగలు ఊగిపడే ప్రమాదంతో ప్రజలు నిర్ఘాంతులయ్యే పరిస్థితి నెలకొనేది. ఈ సమస్యపై గతంలో పలు మార్లు స్థానిక ప్రజలు విన్నవించినప్పటికీ, అప్పటి ప్రభుత్వాలు పట్టించుకోలేదు. అయితే, ఇటీవల గ్రామస్తులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్ కి వినతిపత్రం అందజేయగా, ఆయన ఇది దేవరకొండ శాసనసభ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే దీనిపై సానుకూలంగా స్పందించి, తన ప్రత్యేక నిధుల నుంచే తక్షణమే చర్యలు చేపట్టారు. చింతపల్లి మండల విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ఇండ్లపైనుండి వెళ్తున్న 11 కె.వి. విద్యుత్ లైన్‌ను పూర్తిగా తొలగించారు. ఈ చర్యకు గ్రామస్థులు హర్షధ్వానాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బాలునాయక్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు. ఎట్టకేలకు గ్రామానికి భద్రత కలిగించిన ఎమ్మెల్యే గారికి ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలి

**-బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్**



**కరీంనగర్, మే 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ పాలకుల తరహాలోనే విద్యార్థులకు కాంగ్రెస్ అన్యాయం చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి సర్కార్ గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు నిలిపివేసి ముందుగా పేద బడుగు బలహీన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ఇంటర్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ వృత్తి విద్యా కోర్సుల సంబంధించిన రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల మంది విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్మెంట్ నిధులు చెల్లింపులు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు.. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలో విద్యార్థులు పరీక్షలు రాయక, మరి కొంతమంది విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్ కొరకు కళాశాలల చుట్టూ తిరుగుతూ మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అదే విధంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర ఫీజుల వసూలు చేయలేక ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్ మెంట్ రాక కళాశాల సిబ్బందికి జీతాలు ఇవ్వలేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. విద్యార్థుల, కళాశాల యాజమాన్యం లను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. లోగడ టిఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులను హరి గోస పెట్టింది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే పంతాలో కొనసాగుతున్నట్టు కనిపిస్తుందని , అధికారంలోకి వచ్చిన 18 నెల నుండి విద్యార్థుల ఉసురు పోసుకుంటుందని ఘాటుగా విమర్శించారు. రియంబర్స్మెంట్లు రాకపోవడంతో చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న నాలుగు వేల కోట్ల ఫీజు బకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఎన్నం ప్రకాష్ డిమాండ్ డిమాండ్ చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ , మెస్ చార్జీలు, బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని, ప్రైవేటు యూనివర్సిటీలో సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని. బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు అందరీని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## మాజీ హెూమ్ మంత్రి మహమూద్ అలీని పరామర్శించిన సింగిరెడ్డి, రావుల



**వనపర్తి,మే 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హైదరాబాద్ గ్లెన్నీల్డ్ మల్లారెడ్డి బ్రెయిన్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటున్న మాజీ మంత్రి మహమూద్ అలీని ఈరోజు ఉదయంమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డిలు పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ హెూం మంత్రి మహమ్మద్అలీ కుమారుడు వారి వెంట ఉన్నారు.

## రాజ్యాంగ చట్టాలనుసమాజానికి అందజేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం


**-వనపర్తి జిల్లా సీనియర్ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జ్ కళార్చన**




**వనపర్తి ,మే 27 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాజ్యాంగం చట్టాలను సమాజానికి చేరవేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వనపర్తి జిల్లా ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన అన్నారు. రాబోయే ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం మే 31 ను పురస్కరించుకొని మంగళవారం వనపర్తి జిల్లా ఉర్దూ మీడియం పాఠశాల నందు వేసవి కాల బోధన అభ్యసన వృత్యంతర నైపుణ్య శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల కార్యక్రమం లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.కలర్చన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు, ఉపాధ్యాయులు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆవిర్భావం, ఈ సంస్థ నందు పొందే ప్రయోజనాలు తెలియపరుస్తూ బాల్య వివాహాల ను అరికట్టాలని బాల్య వివాహాల నిరోధక చట్టం గూర్చి, లైంగిక వేధింపుల పోక్సోచట్టం2012 , మోటార్ వాహనాల చట్టం,మానవ అక్రమ రవాణా చట్టం, మహిళ లు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గాను పోష్ యాక్ట్ 2013, డ్రగ్స్,మత్తు పదార్థాలు, వీటన్నిటి పట్ల అవగాహన కల్గి సమాజం లో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే పాత్ర లో ఉపాధ్యాయులు కీలకం అని తెలిపారు. మే31 తేదీన జరుపబోయే పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ప్రతిజ్ఞ ను విధి గా పాటించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఎటువంటి ఫీజు చెల్లించకుండా ఉచిత న్యాయ సహాయం పొందాలని టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు సంప్రదించాలని కోరారు,కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి.ఉత్తరయ్య , అసిస్టెంట్ శ్రీదేవి నిర్వాహకులు, ఉపాధ్యాయులు జి. సుదర్శన్ రావు, పారా లీగల్ వాలంటరీ ప్రతాప్ రెడ్డి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 28వ తేదీన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్కు సిద్ధంగా ఉండాలి

**జిల్లాఅథ్లెటిక్స్అసోసియేషన్అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి శ్రీధర్,నరసింహులు**



**వనపర్తి,మే 27 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):** తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోనీ జింఖానా గ్రౌండ్స్ లో జూన్ 1 న జరుగబోయే 11 వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ వనపర్తి లోని డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడాప్రాంగణంలో ఈ నెల 28 వ తేదీన బుధవారం నిర్వహించనున్నామని అందుకు క్రీడాకారులు సిద్ధంగా ఉండాలని, ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయగలరని ఒక ప్రకటనలో వారు తెలిపారు.

వయో సంబంధిత వివరాలు అండర్-8 బాల బాలికలు
02.06.2017,01.06.2019 మధ్య జన్మించిన వారు అర్హులు.
అండర్-10 బాల బాలికలు
02.06.2015,01.06.2017 మధ్య జన్మించిన వారు అర్హులు.
అండర్- 12 బాల బాలికలు
02.06.2013,01.06.2015 మధ్య జన్మించిన వారు అర్హులు.

ఈవెంట్ల, మిగతా పూర్తి వివరాల కొరకుఅథ్లెటిక్స్ అసోసియేషన్ వనపర్తి జిల్లాప్రధాన కార్యదర్శి బలమోని నరసింహ సెల్:9908629908 కోచ్: షంషీర్ అలీ సెల్ :9441353375 నందిమల్ల శ్రీకాంత్ సెల్: 8096115222 లను సంప్రదించాలని వారు తెలిపారు..

## ప్రశ్నిస్తే అరెస్టులా!

**-మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు**




**వెల్దండ, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి పిలుపు మేరకు వెల్దండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ సర్పంచులు మంగళవారం ఉదయం నిరసనకు సిద్ధమయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లుల విడుదల కోసం పోరాటం చేస్తున్న నేతలను ముందస్తుగా అరెస్టు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అకస్మాత్తుగా వెల్దండ పోలీసులు మాజీ సర్పంచుల నివాసాలకు చేరుకొని, నిరసనకు వెళ్లకముందే వారిని స్టేషన్‌కు తరలించడంతో రాజకీయ వేడి పెరిగింది. లి"రాష్ట్ర వ్యాప్తంగా ?1200 కోట్ల రూపాయలు పెండింగ్‌లో ఉంటే కేవలం ?179 కోట్లు విడుదల చేయడం ఎంతవరకు సమంజసం?"లి అంటూ మాజీ సర్పంచులు ప్రభుత్వంపై ప్రశ్నలు సంధించారు. అక్రమ అరెస్టులతో తమ హక్కులను కాపాడుకునే పోరాటాన్ని వెనక్కి తగ్గించలేమని స్పష్టం చేసిన నేతలు, లి"ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును కబళించడం ఎంతవరకు న్యాయం?"లి అని నిలదీశారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేసి సమస్యలను పరిష్కరించాలన్న డిమాండ్‌తో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ అరెస్టుల్లో లింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్లెపాకుల సోమయ్య, చెదురుపల్లి మాజీ సర్పంచ్ అంజయ్య, గుండాల మాజీ సర్పంచ్ మైసయ్య, చౌదర్పల్లి మాజీ సర్పంచ్ బాలు, వెల్దండ మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, బిఆర్ఎస్ యువ నాయకులు శేఖర్, అశోక్ తదితరులు ఉన్నారు.

## తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ కు ఘన నివాళులు



**కల్వకుర్తి, మే 27(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఆవరణలో కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రు గారి వర్ధంతి ఘనంగా నిర్వహించారు మొదటగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .. ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు మాట్లాడుతూ భారతరత్న అవార్డు గ్రహీత జవహర్ లాల్ నెహ్రూ భారత దేశ తొలి ప్రధానమంత్రి మరియు స్వాతంత్ర సమర యోధుడు. ఆయన భారత జాతీయ కాంగ్రెస్ లో కీలక నాయకుడిగా ఉండి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీతో కలిసి పనిచేశారు . ఆధునిక భారతదేశ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించారు ప్రణాళిక ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామికీకరణ మరియు అణగారిన వర్గాల ఉన్నతికి కృషి చేశారని వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో. మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల రాములు, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, దామోదర్ గౌడ్ , శ్రీను , ఆంజనేయులు, జమ్ముల శ్రీకాంత్ శేఖర్ సైట్లు రామకృష్ణ శ్రీధర్ జంగయ్య వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అప్పారెడ్డిపల్లి గ్రామంలో హైమాక్స్ లైట్లు ప్రారంభం



**మాడుగుల, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మాడుగుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో హైమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గ్రామ అభివృద్ధిలో మరో కీలక ముందడుగుగా, తాజా మాజీ జెడ్పిటిసి గౌరవరం ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా లైట్లను ప్రజలకు అంకితం చేశారు. రాత్రివేళ గ్రామం వెలుగుతో నిండిపోయేలా హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామంలో రవాణా, భద్రత, ప్రజా జీవనం మరింత సౌకర్యంగా మారేందుకు వీటిని కీలకంగా భావిస్తున్నారు. కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు, కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు అభివృద్ధికి మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు.

# గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే ఉప్పల వెంకటేష్ లక్ష్యం

– తగుల్ల కొండల్ యాదవ్



**వెల్దండ, మే 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో మంగళవారం, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. బిఆర్ఎస్ యువ నాయకుడు తగుల్ల కొండల్ యాదవ్ ఈ కిట్లను అందజేస్తూ, ”తల్లి ఆరోగ్యమే భవిష్యత్ సమాజానికి బలమైన పునాది” అంటూ మహిళల సంక్షేమంపై తన దృక్పథాన్ని వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లో ముందుండే ఉప్పల వెంకటేష్, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ”మహిళల ఆరోగ్యాన్ని ప్రాధాన్యం ఇచ్చినప్పుడే సమాజం అభివృద్ధి సాధించగలదు” అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తను పరామర్శించిన జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి




**వెల్దండ,మే 27( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామపంచాయతీ లోని తుమ్మలకుంట తండాకు చెందిన బిజెపి కార్యకర్త రమావత్ కుమార్ ఇటీవల ప్రమాదవశాత్తు జెసిబి వాహన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్లోని ఓవైసీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయము బిజెపి కార్యకర్తల ద్వారా తెలుసుకొని బిజెపి నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పరామర్శించడం జరిగింది.

## రాజీవ్ యువ వికాసం పై అచ్చంపేట ఎమ్మెల్యే కీలక చర్చ



**అచ్చంపేట, మే 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలుపై కీలక సమావేశం జరిగింది. నియోజకవర్గంలో యువత అభివృద్ధికి దోహదం చేసే విధంగా ఈ పథకం అమలుచేసేందుకు అవసరమైన విధివిధానాలపై ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, వంగూరు మండల నేతలు, కాంగ్రెస్ కార్యకర్తలు మంతనాలు జరిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, శిక్షణను అందించేందుకు రాజీవ్ యువ వికాసం విస్తృతంగా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత స్వయం సమృద్ధి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది అని అభిప్రాయపడ్డారు. ఉద్యోగ అవకాశాలను సమర్థవంతంగా అందించేందుకు, ప్రభుత్వం నిర్దేశించిన విధానాలను ప్రజలకు చేరువ చేయడానికి కట్టుదిట్టమైన కార్యాచరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అంటూ నాయకులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో పథకం అమలుపై కార్యాచరణ రూపొందించేలా జోష్ నింపే చర్చలు జరిగాయి. ప్రతి అర్హత కలిగిన యువకుడికి అవసరమైన మార్గదర్శనం అందించాలి అని నేతలు సూచించారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ



పంజుగుల గ్రామంలో మెడికల్ కిట్ల పంపిణీ



తుర్కలపల్లి గ్రామం లో మెడికల్ కిట్ల పంపిణీ

**కల్వకుర్తి, మే 27(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణ పరిధిలోని పంజుగుల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రస్ట్ చైర్మన్ మరియు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో, గ్రామంలోని మహిళలకు ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ అభివృద్ధిలో ఆరోగ్య సంరక్షణకూ ప్రాధాన్యం కల్పిస్తూ, స్థానిక గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేయడం ఎంతో ఉపయోగకరమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. మహిళల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా తుర్కలపల్లి గ్రామంలోనూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామ అభివృద్ధి పట్ల ఆసక్తి చూపుతూ, స్థానిక గర్భిణీ స్త్రీలకు అవసరమైన ఆరోగ్య సహాయాన్ని అందించేందుకు ఉప్పల వెంకటేష్ ప్రత్యేక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమయం మారింది
# మనం మారాల్సిన అవసరం ఉంది!





పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఏ కష్టమైనా భరించేందుకు సిద్ధంగా ఉంటారు. కానీ అదే తల్లిదండ్రులు కొన్ని కీలక విషయంలో అపరాధం చేయడం ఆలోచించాల్సిన విషయం. పిల్లలు చెడిపోవడానికి వారిలోని స్వభావం, మీడియా, ఫోన్, స్నేహితులు, ఉపాధ్యాయులు కారణమా? అవును కానీ అవి కేవలం 10 శాతం మాత్రమే. మిగతా 90 శాతం బాధ్యత తల్లిదండ్రులదే!

**గారాబమే గాడిదను మోపించడమా**
ప్రేమ ఒక హద్దు వరకే సరైనది. పిల్లలపై చూపే అతి ప్రేమ, అధిక గారాబం చివరికి వారికి కష్టాన్ని తెలియనివారిగా మలుస్తోంది. పిల్లల చేత ఏ చిన్న పని చెప్పినా “నాకు టైమ్ లేదు”, “నేను బిజీగా ఉన్నాను”, “చేయడం నచ్చదు” అనే సమాధానాలు వినిపిస్తున్నాయి. మితిమీరి చూసే తల్లిదండ్రులే వారికి ఇలా ప్రవర్తించటానికి మార్గం చూపిస్తున్నారు.

**ఫోన్‌లకూ మించిన సమస్య ‘ఫ్రీడమ్’**
ఇప్పటి తరం పిల్లలు తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను అర్థం చేసుకోకుండా దుర్వినియోగం చేస్తున్నారు. స్కూల్ బ్యాగ్‌ను తాము శుభ్రం చేసుకోవడం లేదు. ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేయడం లేదు. ఒకప్పటి పిల్లలకి తలస్నానం చేయడం తప్పక ఉండేది. ఇప్పటి వారికి ఐస్ క్రీమ్ తినడమే ముఖ్యం. పొద్దున లేవడమంటే శ్రమ, రాత్రి 10 గంటలకైనా పడుకోవడమంటే శిక్షగా భావిస్తున్నారు.

**డబ్బు విలువ తెలియని పెంపకం**
వస్తువులను విసిరి కొడతారు. ఫ్రెండ్ పార్టీల పేరుతో డబ్బులు ఖర్చు చేస్తారు. తల్లిదండ్రులు ఇచ్చిన డబ్బుతో తాము ఏమి చేస్తున్నారు అనే బాధ్యత లేదు. అలాంటప్పుడు డబ్బు విలువ ఎప్పుడు తెలుస్తుంది? పిల్లలకు ఓ పనికొచ్చే బడి పాఠం చెప్పాల్సిన చోట “చూస్తే ఏమనుకుంటారు? మన స్థాయి తగ్గిపోతుందా?” అనే తప్పుడు అహంకారాన్ని తల్లిదండ్రులే పెంచుతున్నారు.

**కూరగాయ తినని కల్చర్**
వంట చేయలేని యువతులు పెరిగిపోతున్నారు. పెరుగుని చూస్తే వాంతి వస్తుందట! ఫ్రూట్స్ తినరు. స్ట్రీట్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్‌కే ప్రాధాన్యత. అందుకే 20 ఏళ్లకే గ్యాస్, అల్సర్, కిడ్నీ స్టోన్స్ మొదలైన ఆరోగ్య సమస్యలు. ఇలాంటి తిండి అలవాట్ల వల్లే నేటి తల్లులు సిజేరియన్ ద్వారానే పిల్లల్ని కనాల్సి వస్తోంది. పుట్టే పిల్లలలోనూ జన్యు లోపాలు పెరుగుతున్నాయి. ఆరోగ్యకర ఆహారాన్ని అలవాటు చేయకపోతే భవిష్యత్తు ప్రమాదమే.

**సాంప్రదాయాలు అర్థం చేసుకున్నామా?**
సాంప్రదాయం అంటే కేవలం పూజలు చేయడం కాదు. సాంప్రదాయం అంటే ం బాధ్యత తెలుసుకోవడం, కష్టాన్ని భరిస్తూ ముందుకు సాగడం, పెద్దల్ని గౌరవించడం, కుటుంబానికీ సమాజానికీ తోడుగా నిలవడం. ఇవన్నీ పిల్లలకు చిన్నప్పుడే నేర్పాల్సిన విషయాలు. దాతృత్వం, నాయకత్వం, ఓర్పు, గౌరవం, సేవా తత్వం, దైవ భక్తి, దేశభక్తి ఇవన్నీ నిజమైన భారతీయ సాంప్రదాయాల మూలసూత్రాలు.

**తల్లిదండ్రులు మారితేనే సమాజ మారుతుంది!**
ఇవన్నీ చదివి పిల్లలపై కోపం తెచ్చుకోవడం కాదీ వ్యాస ఉద్దేశ్యం. వారికి మార్గనిర్దేశం చేయాల్సింది మనమే. పిల్లలను ప్రేమించండి%ా% కానీ వారిని జీవితంలో నిలబెట్టేలా ప్రేమించండి. పని చేసేవారిగా, బాధ్యత వహించేవారిగా, శ్రమించేవారిగా మార్చండి. అదే మన పిల్లలకు ఇచ్చే గొప్ప బహుమతి!

– ఇవాళ మనం ఎలా ఆలోచిస్తే రేపటి సమాజం అలా తయారవుతుంది.

– పిల్లలకు ఆర్థికంగా కాకుండా మానసికంగా దృఢత ఇవ్వండి. అదే నిజమైన వారసత్వం.

వ్యాసకర్త
చెరుకు జంగయ్య గౌడ్



## రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా పద్మ అవార్డుల ప్రదానం..

**–పద్మభూషణ్ అందుకున్న నటి శోభన.**

**న్యూఢిల్లీ, మే 27(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. పలు రంగాల్లో విశేష సేవలందించిన పలువురికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, హీరో బాలకృష్ణ సహా పలువురు ప్రముఖులు సహా 71 మంది అవార్డులను అందుకున్నారు. తాజాగా మిగతా వారందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను ప్రదానం చేశారు. కళారంగం నుంచి నటి డాక్టర్ శోభన చంద్రకుమార్ పద్మభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ పద్మశ్రీని స్వీకరించారు. ఏపీ నుంచి వీరాఘవేంద్రాచార్య పంచముఖి, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ పద్మశ్రీ అవార్డులను స్వీకరించారు. కన్నడ నటుడు అనంత్ నాగ్ పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. అలాగే, సామాజిక సేవరంగంలో చేసిన కృషికి సాధ్వి రితంభర పద్మ భూషణ్, సంగీతకారుడు రికీ కేజ్ పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి ప్రదానం చేశారు. ప్రజా వ్యవహారాల్లో చేసిన కృషికి గాను న్యాయమూర్తి (రిటైర్డ్) జగదీష్ సింగ్ ఖేహర్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మవిభూషణ్ అవార్డును ప్రదానం చేశారు. గాయని శారదా సిన్హా (మరణానంతరం)కు పద్మవిభూషణ్‌ను ప్రదానం చేయగా.. ఆమె తరఫున తనయుడు అవార్డును అందుకున్నారు. కళారంగంలో కుముదిని రజనీకాంత్ లఖియా (మరణానంతరం)కి పద్మ విభూషణ్ అవార్డును ప్రదానం చేయగా.. ఆమె తరపున మనువడు అవార్డును స్వీకరించారు.